**0128**
**TS**

**C**

Total No. of Questions – 21
Total No. of Printed Pages – 3

Regd. No. | | | | | | | | | | |

## Part – III
## BOTANY, Paper-I
### (Telugu Version)

Time : 3 Hours] [Max. Marks : 60

గమనిక : ఈ క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి.

(1) విభాగము – 'ఎ' లోని అన్ని ప్రశ్నలకు, విభాగము – 'బి' లోని ఎనిమిది ప్రశ్నలలో ఏవైనా ఆరింటికి, విభాగము – 'సి' లోని మూడు ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానములు వ్రాయుము.

(2) విభాగము – 'ఎ' లోని క్రమ సంఖ్య 1 నుండి 10 వరకు గల ప్రశ్నలు "అతిస్వల్ప" సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. ప్రతి సమాధానము 5 పంక్తులకు పరిమితము. ఈ ప్రశ్నలన్నింటికి తప్పనిసరిగా ఒకేచోట అదే వరుసలో సమాధానములు వ్రాయవలెను.

(3) విభాగము – 'బి' లోని క్రమ సంఖ్య 11 నుండి 18 వరకు గల ప్రశ్నలు "స్వల్ప" సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు. ప్రతి సమాధానము 20 పంక్తులకు పరిమితము.

(4) విభాగము – 'సి' లోని క్రమ సంఖ్య 19 నుండి 21 వరకు గల ప్రశ్నలు "దీర్ఘ" సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు. ప్రతి సమాధానము 60 పంక్తులకు పరిమితము.

(5) 'బి' మరియు 'సి' విభాగముల లోని ప్రశ్నలకు అవసరమున్నచోట భాగములను గుర్తించి, పటములను గీయవలెను.

### విభాగము – 'ఎ' $10 \times 2 = 20$

సూచన : అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. ప్రతి సమాధానము 5 పంక్తులకు పరిమితము.

1. మామిడి శాస్త్రీయనామాన్ని తెలపండి. ప్రజాతి, జాతి నామాలను గుర్తించండి.
2. మెండల్ ను "జన్యుశాస్త్ర పిత" గా ఎందుకు పరిగణిస్తున్నారు ?
3. పురావృక్ష శాస్త్రం అంటే ఏమిటి ? దాని ఉపయోగం ఏమిటి ?



www.eenadupratibha.net

4. సయాథియం లోని గిన్నె వంటి నిర్మాణం స్వరూపాన్ని తెల్పండి. ఏ కుటుంబంలో అది కనిపిస్తుంది ?

5. "ఈనెల వ్యాపనం" ను నిర్వచించండి. ద్విదళబీజాలు ఏకదళ బీజాల నుండి ఈనెల వ్యాపనంలో ఏ విధంగా విభేదిస్తాయి ?

6. 'భూఫలనం' అంటే ఏమిటి ? ఈ దృగ్విషయాన్ని ప్రదర్శించే మొక్క పేరు తెల్పండి.

7. 70s మరియు 80s రైబోసోమ్‌లో 's' అంటే అర్థం ఏమిటి ?

8. ఒక పరాగ కోశంలో 1200 పరాగ రేణువులు ఉన్నచో, వాటిని ఎన్ని సూక్ష్మసిద్ధ బీజమాతృకలు ఉత్పత్తి చేసి ఉండవచ్చును ?

9. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

10. న్యూక్లియోసైడ్, న్యూక్లియోటైడ్‌కు మధ్యగల భేదమేమి ?

## విభాగం – 'బి' $6 \times 4 = 24$

సూచన : ఈ క్రింది వానిలో ఏ ఆరింటి కైనను సమాధానాలు వ్రాయండి. ప్రతి సమాధానము 20 పంక్తులకు పరిమితము.

11. క్రైసోఫైట్ ల ముఖ్య లక్షణాలు, ప్రాముఖ్యతలను తెల్పండి.

12. ఎరుపు వర్ణ, గోధుమ వర్ణ శైవలాల మధ్య తేడాలను తెల్పండి.

13. ఈ క్రింది పుష్పించే మొక్క భాగాలను గుర్తించి, అవి ఏకస్థితి కాలా(n) లేదా ద్వయస్థితి కాలా(2n) అనేది వ్రాయండి.

| | |
|---|---|
| (ఎ) అండాశయం | (బి) పరాగకోశం |
| (సి) స్త్రీ బీజకణం | (డి) పరాగరేణువు |
| (ఇ) పురుష సంయోగ బీజం | (యఫ్) సంయుక్త బీజం |
| (జి) ప్రతిపాద కణం | (యచ్) స్థూలసిద్ధ బీజ మాతృకణం |

14. బెంథామ్ & హూకర్ ల వర్గీకరణలో ద్విదళ బీజ (డైకాటిలిడానే) తరగతి మీద లఘుటీక వ్రాయండి.

15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.

16. విరామంలో లేక పోయినప్పటికి అంతర్లక్షను విరామదశ అంటారు. వ్యాఖ్యానించండి.

17. వాయురంధ్రాలు, పత్రరంధ్రాలు మధ్య ఉండే భేదాలు ఏమిటి ?

18. ఎడారి మొక్కల అంతర్నిర్మాణ సంబంధమైన అనుకూలనాలను తెలపండి.



www.eenadupratibha.net

## విభాగం – 'సి'

$2 \times 8 = 16$

సూచన : ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. ప్రతి సమాధానము 60 పంక్తులకు పరిమితము.

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో పటాలతో వివరించండి.

20. పరాగ సంపర్కానికి తోడ్పడే సహకారుల గురించి క్లుప్తంగా రాయండి.

21. భాగాలను గుర్తించిన పటం సహాయంతో పృష్ఠోదర పత్రం అంతర్నిర్మాణాన్ని వర్ణించండి.

www.eenadupratibha.net